# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

భత్యాలు — నగర పరిహార భత్యం (సి.సి.ఎ) – 2010 సవరించిన వేతన శ్రేణులు - తొమ్మిదవ వేతన సవరణ సంఘు సిఫార్సులు – ఆమోదించడమైనది - ఉత్తర్వులు – జారీ.

---

## ఆర్ధిక (వేతన సంఘం I ) శాఖ

ప్ర.భుత్వ ఉత్తర్వు (ఎం.ఎస్.) నం. 65 తేది 09-03-2010

పరిగణన పత్రాలు

1. ప్రభుత్వ ఉత్తర్వు (ఎం.ఎస్.) నం. 438 సాధారణ పరిపాలన (ప్రత్యేక ఎ) శాఖ తేది 07-07-2008
2. ప్రభుత్వ ఉత్తర్వు(ఎం.ఎస్.)నం. 483 సాధారణ పరిపాలన (ప్రత్యేక ఎ) శాఖ తేది 12-10-2009
3. ప్రభుత్వ ఉత్తర్వు(ఎం.ఎస్.)నం. 52 ఆర్ధిక (వేతన సవరణ సంఘం ) శాఖ తేది 25-02-2010

---

**ఉత్తర్వు : -**

మొదటి పరిగణన పత్రం లో తొమ్మిదవ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేసి, శ్రీ సి.ఎస్. రావు ఐ.ఎ.ఎస్ (రిటైర్డ్) వారిని వేతన సవరణ సంఘు కమీషనర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. పిమ్మట, రెండవ పరిగణన పత్రం లో వేతన సవరణ సంఘు విధివిధానాలను విస్తృతం చేసిఅదనంగా మరికొన్ని విధులు చేరుస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.వేతన సవరణ సంఘం తన నివేదికను 05-12-2009 ప్రభుత్వానికి సమర్పించింది.

2. తొమ్మిదవ వేతన సవరణ సంఘం ఇతర సిఫార్సులతో పాటు, నగర పరిహార భత్యం (సి.సి.ఎ) సవరిస్తూ క్రింది సిఫార్సులు చేసింది. ఆ సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించి, తదనుగుణంగా, జి.ఓ. (పి) నం. 215, ఆర్ధిక శాఖ (వేతన సంఘం ) తేది 30.08.2005, జి.ఓ. (పి) నం. 182, ఆర్ధిక శాఖ (వేతన సంఘం ) తేది 29.06.2006, జి.ఓ. (పి) నం. 181, ఆర్ధిక శాఖ (వేతన సంఘం ) తేది 29.6.2006, జి.ఓ. (పి) నం. 273, ఆర్ధిక శాఖ (వేతన సంఘం ) తేది 05.11.2007 లలో ఉత్తర్వులలో నిర్దేశించిన నగర పరిహార భత్యం (సి.సి.ఎ) రేట్లని ఈ విధంగా సవరించడమైనది

| వేతన విస్తృతి (పే రేంజ్) రూ. | గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రూ. | గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ రూ. | ఇతర నగర పాలక సంస్థలు రూ. |
|---|---|---|---|
| రూ.8200 వరకు | 200 | 120 | 100 |
| రూ.8200 పైన రూ. 13270 వరకు | 300 | 160 | 120 |
| రూ.13270 పైన రూ.18030 వరకు | 350 | 230 | 130 |
| రూ.18030 పైన | 525 | 350 | 140 |

3. నగర పరిహార భత్యం (సి.సి.ఎ) చెల్లింపుకు వేతనానికి, ప్రాధమికనియమావళి 9(21)(ఎ)(1) లో నిర్వచనం వర్తిస్తుంది.

4. 2010 సవరించిన వేతన శ్రేణులలో వేతనం పొందుతున్న అందరి ప్రభుత్వోద్యోగులకు, స్థానిక సంస్థల, ఎయిడ్డెడ్ సంస్థల ఉద్యోగులకు సంస్థల వర్క్ ఛార్జిడ్ ఉద్యోగులకు పై ఉత్తర్వులు వర్తిస్తాయి.

5.(1) ఈ క్రింది వారికి పై ఉత్తర్వులు వర్తించవు.

a. 2005 సవరించిన వేతన శ్రేణులలో వేతనం పొందుతున్న ఉద్యోగులకు,
b. ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలల్లో, విశ్వవిద్యాలయాలలో పనిచేస్తూ యు.జి.సి..లేదా ఐ.సి ఏ.ఆర్. లేదా ఏ.ఐ.సి.టి.ఇ. వేతన శ్రేణులలో వేతనం పొందుతున్న భోదన సిబ్బందికి,
c. ఆలిండియా సర్వీస్ అధికారులకు,
d. ఆంధ్రప్రదేశ్ హయ్యర్ జ్యుడిషియల్ సర్వీస్, ఆంధ్రప్రదేశ్ జ్యుడిషియల్ సర్వీస్ లకు చెంది మొదటి జాతీయ న్యాయ కమీషన్ వేతనాలు పొందుతున్న అధికారులకు .

5(2) పై పేరాలో 5(1) (ఎ) వారు ప్రస్తుత రేట్లలో నగర పరిహార భత్యాన్ని (సి.సి.ఎ) పొందుతారు.

6. ఈ ఉత్తర్వులు 01-02-2010 నుండి అమలులోకి వస్తాయి.ఫిబ్రవరి 2010 నెలకు నగర పరిహార భత్యం బకాయిలు ఉద్యోగుల భవిష్యనిధికి జమ అవుతాయి.భవిష్యనిధి లేని ఉద్యోగులకు ఈబకాయిలు కంపల్సరీ సేవింగ్స్ ఖాతాకు జమ అవుతాయి. 2010 సవరించిన వేతన శ్రేణులలో ఏప్రెల్ 2010 లో చెల్లించే మార్చి నెల జీతంతో ఈ ఉత్తర్వుల ద్వారా మంజూరైన ఇంటిఅద్దె భత్యం నగదురూపంలో చెల్లింపబడతుంది.

8. ఈ ఉత్తర్వులు ఇంటర్నెట్ లో లభ్యమవుతుంది. దీనిని htpp://www.aponline.gov.in, htpp://www.apfinace.gov.in నుండి పొందవచ్చు.

**( ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు మరియు వారి పేరిట)**

**జి. సుధీర్**

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి

ఆంధ్రప్రదేశ్ మహాగణకుల వారికి

ఇతం ఎడ్రస్ ఎంట్రీలు

//ఉత్తర్వులమేరకు పంపడమైనది//

విభాగాధికారి